విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 23, మే 2025

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.సి.ఎ.పి)పై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద పురోగతిలో ఉన్న పనులు వేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని జిసిహెచ్‌లో చేపడుతున్న మల్టీ లెవెల్ పార్కింగ్‌ను పది రోజుల్లోపు పూర్తి చేయాలని, రాంనగర్ బ్రిడ్జి దగ్గర గ్రీనరీ అభివృద్ధి పనులు, ఇతర పనులను పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయడంపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఎస్ఈ చంద్రశేఖర్, డిటిసి వీర్రాజు, నగర పాలక సంస్థ ఈఈ షాకీర్ హుస్సేనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనలిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

గవి మఠం భూములను వేలం పాటను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - అనంతపురం : గవి మఠం భూములను వేలం పాటను వెంటనే రద్దు చేయాలి డిఆర్ఓఏ. మలోలకు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి గురువారం కలెక్టరేట్లోని డిఆర్వో ఆఫీస్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం, కొత్తకోట గ్రామం గవి మఠానికి సంబంధించిన సాగు చేసుకుంటున్న వ్యవసాయదారులకు సాగు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని సాగు క్రమబద్ధీకరణ చేయాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. సాగుకు సంబంధించి సర్వేనెంబర్ 590బి 12.57 ఎకరాలు 835 సర్వేనెంబర్ 39.63 ఎకరాలు ఈ భూములు గతంలో 30సంవత్సరాల క్రితం సిపిఐ రాష్ట్ర నాయకులు ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, రామకృష్ణ నేతృత్వంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన గుత్తలు ఎప్పటికప్పుడు కడుతున్నారన్నారు. సాగు చేసుకుంటున్నటువంటి రైతులకు ఒక సెంటు భూమి లేదు, ఒక ఎకరా భూమి లేదన్నారు. గవి మఠం సంబంధించి దేవదాయ శాఖ ఉన్నపలంగా ఈ నెల 23వ తేదీ వేలంపాటలు వేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా సాగులో ఉంటున్నటువంటి వారికి అవకాశం కల్పించాలని క్రమబద్ధీకరణ చేయాలని వేలంపాటలు రద్దు చేయాలని ఇది వరకు ఉన్న పద్ధతుల్లోనే కొనసాగించాలని డిఆర్ఓను కోరడం జరిగిందన్నారు. డిఆర్వో సానుకూలంగా స్పందించారన్నారు. ఈ విషయంపై ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. తక్షణం సాగుదారులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు సిపిఎం మండల కార్యదర్శి చంద్రాయుడు, పుట్లూరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా కూడా లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సాయినగర్ 2వ క్రాస్‌లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీరో క్రాస్, 1వ క్రాస్, 2వ క్రాస్ లో ఉన్న కార్డుదారుల ఇల్లు వద్దకు వెళ్లి పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షేక్ అర్షియ, అరుణమ్మ, తదితర లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం తీసుకున్నారా, పంచదార తీసుకున్నారా, యూపీఐ పేమెంట్ తీసుకుంటారా, బియ్యం నాణ్యతగా ఉన్నాయా, డబ్బు ఏమైనా ఇచ్చారా, మీ డీలర్ ఎవరు, వారి పేరు ఏంటి, ఏ సమయానికి ఎండియు ఆపరేటర్లు వస్తారు, ఎప్పటినుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు, ప్రభుత్వ నుంచి వచ్చే బియ్యం, పంచదార, గోధుమపిండి నాణ్యతగా ఉన్నాయా, బియ్యంతో అన్నం వండుతారా, డీలర్ పట్ల ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా, తదితర వివరాలను వారి నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయినగర్ 2వ క్రాస్‌లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆర్టిజిఎస్ ద్వారా తీసుకునే ఫీడ్ బ్యాక్ లో అనంతపురం అర్బన్ మండలంలో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం యొక్క నాణ్యత బాలేదని చెప్పడం వల్ల దానిని అనలైజ్ చేసి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లు అందరూ కూడా ఎఫ్పి షాప్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల పనితీరు, వారిపైన ఉన్న ఫీడ్బ్యాక్ బట్టి ర్యాండంగా ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు ముగ్గురి ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడడం జరిగిందని, ఈ డిపో పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తెలియలేదని, అయితే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు ఉండకూడదనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రాథమిక డేటా ప్రకారం అనంతపురం రూరల్, గుంతకల్లు మండలాల్లో బియ్యం తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని, ఆ రెండు మండలాలపై దృష్టి పెడతామన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది ఎండియు ఆపరేటర్లు, దీపం పథకం కింద ఉన్న డెలివరీ బాయ్స్ ప్రవర్తనను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని, వృత్తిపరమైన ప్రవర్తన ఎలా ఉండాలి, ప్రభుత్వ నుంచి ఉన్న అంచనాలు ఏమిటి అనేది వారికి తెలియజేస్తామన్నారు. తర్వాత కూడా వారి పనితీరు బాలేకపోతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు సంబంధించి ర్యాండంగా తనిఖీలు ఉంటాయన్నారు. డీఎస్ఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కణేకల్లు : కనేకల్ గ్రామంలో మండలం సీపీఐ మహాసభల సమావేశం విజయవంతం చేయాలని కనేకల్ మండల కార్యదర్శి ఏం.గౌస్ పీర్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యలయంలో ఏం. గౌస్ పీర్ మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా మహాసభలను ఈనెల 26 తేదీ సోమవారం రోజున కనేకల్‌లోని సీపీఐ ఆఫీస్ నందు మహాసభల సమావేశం జరుగును, ఈ కార్యక్రమానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు సీపీఐ అనుబంధం కార్మికులు సంఘాల రైతులు అందరూ పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు.

వేసవి శిక్షణ తరగతుల ముగింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని స్వచ్ఛంద సంస్థ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు ఈ నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమం స్థానిక షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించారు. చదరంగం, యోగ, భగవద్గీత, ఏరోబిక్ డాన్స్, బేసిక్ మాథ్స్, గుడ్ హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్, షటిల్ బాడ్మింటన్, పబ్లిక్ స్పీకింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, బేసిక్ ఇంగ్లిష్, ఫుట్ బాల్, ఏ.ఐ, నృత్యం తదితర మొత్తం 15 అంశాలపై 21 రోజులు శిక్షణ ఇచ్చి, పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు షీల్డ్, సర్టిఫికెట్ లు అందజేశారు. అలాగే పిల్లలకు శిక్షణ ఇచ్చిన నిస్వార్థ ఉపాధ్యాయులను సంస్థ నిర్వాహకులు తాటికొండ వెంకట్ అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న నిస్వార్థ ప్రతినిధులు ఓబులేష్, చంద్ర శేఖర్, సునీత, మంజు శ్రీ, నిర్మల, లక్ష్మి, వస్నూర్ స్వామి, శ్రీనివాస్ రావు, రాజశేఖర్, మురళి పాల్గొనగా అతిథులుగా దివాకర్, పుష్ప అక్క నారాయణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

విశాలాంధ్ర-పామిడి: సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డిసిహెచ్ ఎస్ పాల్ రవికుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ,పరీక్ష గది, ఎక్స్‌రే, ఈసీజీ గదులను పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్‌లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు, సిబ్బంది ఉన్నారా..? లేదా..? అని చూశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. రోగుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఒక రోగులకి రూ.80రోజుకు భోజన సదుపాయాన్ని కల్పించేందుకు ఆసక్తి కలవారు ముందుకు రావాలని సూచించారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సర్వీసెస్ లేదు అని విలేకరి ప్రశ్నించాడు. అంబులెన్స్ మేనేజర్ తో ఫోన్ మాట్లాడి సమస్య పరిష్కరించామని తెలిపారు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి పేషెంట్స్ అధికంగా వస్తున్నందున ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు పంపాము అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకార్తిక్ రెడ్డి, హెడ్ నర్స్ శివకుమారి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

యోగా ఆంధ్ర పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంతకల్లు: యోగ చేయడం వల్ల మనిషికి ప్రశాంతత, మానసిక ఒత్తిడి నుంచి ఉపసహెనం పొందవచ్చని డాక్టర్ సాజిదా సుల్తానా అన్నారు. యోగ ఆంధ్రా మే 22నుంచి జూన్ 22వరకు యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆమె అన్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక యూనాని ఆసుపత్రిలో వైద్యులు సాజిదా సుల్తానా, ఏరియా ఆస్పత్రికి సూపర్డెంట్ డాక్టర్ అజేందర్ రావు యోగ ఆంధ్ర పోస్టర్‌ను విడుదల చేశారు. యోగ శిక్షకురాలు శివ నాగమణి అసనాలను చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అహరోను పాల్గొన్నారు.

యోగాసనాలతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-అనంతపురం : వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. గురువారం ఉదయం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ వివేకానంద యోగా సెంటర్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 వరకు నెలరోజుల పాటు క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనేవారందరు యోగయాప్ లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు వై.ఆంజనేయులు ఆసనాల ప్రాముఖ్యత వివరిస్తూ యోగ ఆసనాలు వేయించారు. వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజీ సెంటర్ లో ప్రతిరోజు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వై. ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శైలజ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పద్మ శ్రీ మెడికల్ సిబ్బంది, యోగ గురువులు దివాకర్, డా. శ్రీనివాసులు, వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్ యోగ సాధకులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : ప్రస్తుత బదిలీల్లో రెండు డిఎస్సిలో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్ట పోతున్నారు వారికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఉపాధ్యాయుడు మొదట ఎస్జీటిగా సెలెక్ట్ అయి తర్వాత అన్ని అనుమతులతో ఎస్ఏగా సెలెక్ట్ అయినవారు ఒకే సర్వీస్ పుస్తకంతో అతని సర్వీస్ వ్రాయబడి, గత బదిలీల్లో సర్వీస్ పాయింట్లు వచ్చినప్పటికీ ప్రస్తుత బదిలీల్లో వారికి ఎస్ ఎగా సెలెక్ట్ అయినప్పటినుంచి సర్వీస్ పాయింట్లు ట్రాన్సర్ అప్లికేషన్‌లో వస్తున్నాయి. దీనివలన అలాంటి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ అంశాన్ని ఎస్టియు జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. ప్రభుత్వము స్పందించి వారికి క్యాడర్‌తో నిమిత్తం లేకుండా సర్వీసులో చేరినప్పటినుంచి గతంలో మాదిరిగా సర్వీస్ పాయింట్స్‌లు ఇవ్వాలన్నారు. అలాగే కొన్ని మండలాలలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ యు పి పాఠశాలకు అలాగే కొనసాగించ కుండా మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా డి గ్రేడ్ చేశారన్నారు. దీనివలన బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఆరు కిలోమీటర్‌ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాల లకు వెళ్లలేక ఇబ్బంది పడే అవకాశం ఉన్నదని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వాటిని యుపి పాఠశాలలుగా కొనసాగించక పోవడం చాలా అన్యాయమని వాటిని ఇప్పటికైనా యు పి పాఠశాలలుగా కొనసాగించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ఒకప్రకటనలో గురువారం ప్రభుత్వానికి తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం గడే హెూతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం పద్మ ఆధ్వర్యంలో గురువారం చాబాల గ్రామంలో సీజనల్ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు. దోమకాటు బారి నుంచి కాపాడు కోడానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ ఎం పద్మ, ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి గ్రామసర్పంచ్ మల్లెల జగదీష్ వివరించారు.

గొర్రెకు శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రానికి చెందిన కప్పల నారాయణస్వామి గొర్రెల కాపరి యొక్క గొర్రెకు గత ఆరు నెలలుగా ఒక పాపిల్లొమాటోస్ ట్యూమర్ చిన్నదిగా మొదలై పెరిగి పెద్దదవుతూ దాదాపు అరకిలో బరువుకు పెరిగింది. ఇటీవల ఆ ట్యూమర్ పగిలి పోయి, చిద్రమై పురుగులు పడి దుర్వాసనతో ఆ గొర్రె తీవ్ర ఇబ్బంది పడుతోంది. గొర్రెల కాపరి గొర్రెను గురువారం శింగనమల ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకొని రాగా, డాక్టర్ పద్మనాభం సహాయ సంచాల కులు పరీక్షించి, శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని తెలియ జేశారు. గొర్రెల కాపరి అంగీకరించడంతో వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి పాపిల్లోమాటస్ ట్యూమర్ మొత్తమును తీసివేశారు. అనంతరం గొర్రెకు కావలసిన ఫ్లూయిడ్స్, యాంటీబయోటిక్స్, అనాలజీ సిక్స్ ఇచ్చి పంపారు. చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతూ ఉన్న గొర్రెను ప్రాణాపాయం నుండి రక్షించినందుకు గొర్రెల కాపరి కప్పల నారాయణస్వామి సంతోషంతో డాక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శస్త్ర చికిత్స నిర్వహణలో శ్రీమతి రంగనాయకమ్మ , చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

24న జీ తెలుగు అప్సర అవార్డ్స్

విశాలాంధ్ర - అనంతపురం : వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ నెల 24 వ తేది సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు.

ఘనంగా హనుమ జయంతి ఉత్సవాలు

హాజరైన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

విశాలాంధ్ర-గుంతకల్లు : శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈవో, ఆలయ చైర్మన్, వేద పండితులు అర్చకులు స్వాగతం పలికారు. వారికి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, టిడిపి నాయకులు పాలు మల్లికార్జున, కూటమి నాయకులు, ఆలయ ఈఓ కె.వాణి, ఆలయ చైర్మన్ కె.సుగుణమ్మ, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు : కలెక్టర్

విశాలాంధ్ర - అనంతపురం : హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అనంతపురం రూరల్ పరిధిలోని సోములదొడ్డి వద్దనున్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమజ్జయంతి, 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రుద్రాభిషేకం, హనుమద్ హెూమం, తదితర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్‌కి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. హెూమాలను బెల్దోనా వేణుగోపాల శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ప్రమోద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చెరుకు వేణుగోపాల్, బి.రమణ, మురళి, ప్రసాద్, శ్రీధర్, కుమార్, ఆలయ పూజారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పర్యావరణంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుత్తి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రైల్వే బోర్డు గుత్తి డీజిల్ షెడ్ లో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా మార్కెట్ కి వెళ్ళినప్పుడు క్యారీ బ్యాగ్, వాటర్ బాటిల్ తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ ప్రమోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఈ నేత చంద్ర,అశోక్ గౌడ,ఎస్ఎస్సి జనరల్ మనోజ్, విజయానంద్, సూపర్వైజర్లు కార్మికులు పాల్గొన్నారు.అలాగే ఈనెల 22 వ తేదీ నుండి జూన్ నెల 5వరకు జరగబోవు కార్యక్రమంలో ప్రతి కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ల్యాబ్ ఇన్చార్జి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: వసతి గృహాల్లో విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి అని మదనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం వసతి గృహాలలో సురక్షితం, క్రమశిక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. వార్డెన్లు నిరంతరం అధ్యయనం చేస్తూ.. విద్యార్థుల భద్రత ఆడిట్, ఐక్యత భావం, ఫిర్యాదుల పరిష్కారానికి సరికొత్త విధానాలను అనుసరించాలి అన్నారు. విద్యా విజయానికి వసతి గృహాలు తొలిమెట్టుగా.. భావించి విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమల్ బాషా, ఇంటర్నేషనల్ సీనియర్ మేనేజర్ ఎం.విజయలక్ష్మి, పిఆర్ఓ మారుతి ప్రసాద్, రియాజ్ ఆలీ పాల్గొన్నారు.

BRK MUTUALLY AIDED CO-OPERATIVE CREDIT SOCIETY LIMITED

Registered No. AMC/ATP/DCO/2017/4726

#9/356-B, 1st Floor, Andhrabank Road, GUNTAKAL - 515801.

Phone No: 88853 87132 : email : brkmacc@gmail.com

8th ANNUAL GENERAL BODY MEETING

Dear Members,

The 8th Annual General Body meeting of the **BRK MACC Society Ltd,** will be convened as per the below schedule :

Date : Thursday, 26th June 2025, **Time:** 04:30 PM
Venue : Premises of BRK MACC Society Limited, Guntakal.

Kindly make it convenient to attend the meeting.

With Best Regards

K. SOMASEKHAR
Chairman.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, మే 2025

విచారణ పేరుతో కాలయాపన..!

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో తాహశీల్దార్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ, కార్మిక సంఘం, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 650-2 సర్వే నెంబర్‌లో అనర్హులను తొలగించి, అర్హులైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. 650-2 సర్వే నెంబర్‌లో ఆర్డీవో కార్మికుల సమస్యల పైన విచారణ పేరుతో కాలయాపున చేస్తున్నారే తప్ప, ఎటువంటి విచారణ చేపట్టకుండా కార్మికులను మభ్యపెట్టి ,వారి పొట్ట కొట్టే విధంగా అవలంబిస్తున్నారు అని మండిపడ్డారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన వారి దొంగ పట్టాలను రద్దు చేసి, అర్హులైన కార్మికుల ఎవరైతే ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో కార్మికులకు న్యాయం జరగకపోతే రెవెన్యూ అధికారులును రోడ్డు మీదకు తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర,చిన్న,జనార్దన్, ఆదినారాయణ, శ్రీనివాసులు,మహిళా సమైక్య నాయకురాలు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విధులకు.. చుట్టపు చూపుగా..!

▸▸బాధ్యతగా పనిచేయని అధికారులు

▸▸అభివృద్ధిపై దృష్టి సారించని అధికారులు

మండల పరిధిలోని 12 పంచాయతీలు84 గ్రామాలలో బాధ్యతగా పని చేయాల్సిన అధికారులు చుట్టపు చూపుగా పంచాయతీలలో హాజరై మమ అనిపిస్తూ కాలయాపన చేస్తున్నారే గాని అభివృద్ధివైపు అడుగులు వేయడం లేదని తెలుస్తుంది. మండలంలో అక్కడక్కడ ఒకటి లేక రెండు, మూడు చోట్ల పంచాయతీలలో అభివృద్ధి కనిపిస్తుందని సమాచారం,పంచాయతీలు అభివృద్ధి బాటలో కీలక పాత్ర పోషించి ప్రజలకు అందుబాటులో చేరువై ఉండాల్సిన అధికారులు, చుట్టపు చూపుగా హాజరై అభివృద్ధికి నోచుకోని వైనం మండలంలో కొనసాగుతుంది. ప్రజలకు అందాల్సిన జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందించడంలో విఫలమయ్యారని తెలుస్తున్నది, మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మురికివాడల్లా మారిపోయి డ్రైనేజీలు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నా, త్రాగునీరు పైప్ లైన్లు లీకేజ్ అవుతూ రహదారులపై ప్రవహిస్తున్న, విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న, తగు చర్యలు పంచాయతీలలో తీసుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి పంచాయతీలలో నిధులు ఏ పనికి ఖర్చు పెడితే లాభం వస్తుందో అనే ఆలోచన ధోరణిలో పనిచేస్తున్నారే తప్ప, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా పనులు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీ గ్రామంలో చెత్తతో సంపద కేంద్రాలు ఏర్పాటు చేసిన వాటిలో తడి చెత్త పొడి చెత్తను నింపి వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు అమ్మవలసి ఉంది, కానీ కంపోస్ట్ ఎరువు అమ్మిన దాఖలాలు కనబడ డమే లేదని తెలుస్తుంది ఈ చెత్త సేకరణ కోసం రిక్షా సైకిళ్లు, అక్కడక్కడ ట్రాక్టర్లు మంజూరు చేశారు. అయితే వాటిని ప్రజా ప్రతినిధులు కార్యదర్శిలు పంచాయతీ గ్రామంలో ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ నిరుపయో గంగా వదిలేసిన దృశ్యాలు దర్శనమిస్తాయి వీటి కోసం ప్రభుత్వాలు లక్షల ఖర్చు పెట్టి అభివృద్ధి పథంలో పంచాయతీలు నడపడమే ముఖ్య ఉద్దేశమని తెలిపి ఆ పథకాన్ని బాధ్య తగా ఆచరణలో పెట్టకపోవడంతో అన్నియు బూడిదలో పోసిన పన్నీర్ అయ్యాయని తెలుస్తోంది ఇకపోతే మండలంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, గ్రామాలకు విచ్చేస్తారంటే మెప్పు పొందేందుకు తూతూ మంత్రముగా ఆర్భాటాలు చేసి ఆ గ్రామంలో హడావిడి చేసి సమావేశాలను ముగిస్తారు. ప్రభుత్వాలు మాత్రం పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు అంటుంటారు. ఉన్నతాధికారులు కార్యదర్శులకు పనులు అప్పగిస్తే వారు క్రింది స్థాయి సిబ్బందికి అప్పజెప్పి విధులు దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి, అంతేకాక చిలమత్తూరు మండల పరిధిలో కార్యదర్శుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఒక్కొక్క రు రెండు మూడు పంచాయతీలను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది, దీంతో వారు ఏ పంచాయతీలో ఉన్నారో ఏ పట్టణంలో ఉన్నారో ఏ నాయకుడు జతలో ఉన్నారో దేవుడికే ఎరుక, ఈ పరిణామం వలన మరింత అభివృద్ధి కుంటుపడిందని చెప్పవచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పంచాయతీల అభివృద్ధి పై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించి, ముందుకెళితే అభివృద్ధికి నోచుకుంటుందని మండల ప్రజలు మేధావులు చర్చించుకుంటున్నారు.

విశాలాంధ్ర - చిలమత్తూరు

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, యూనిఫామ్,బెల్ట్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలతో వ్యాపారాలు జరుగుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తి నట్లు వ్యవహరిస్తుండంలో అంతర్యంమేమిటని ప్రశ్నించారు. 2009లో వచ్చిన విద్య హక్కు చట్టం ప్రకారం ఏ కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు యూనిఫామ్ బెల్ట్ అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఎవరు పాటించడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్ నాయక్, సాయికుమార్,సాయి ప్రదీప్, వంశి,రాజశేఖర్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి గురువారం ఆర్ మరువపల్లీ స్వగృహంలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదినారాయణ ఊటకూరు కురుపు రమేష్ తాడంగి పల్లి సాయి గిరి పుట్టపర్తి రామాంజన ప్ప జంగాలపల్లి వారికి మంజూరు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యం..

విశాలాంధ్ర-కదిరి: పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ కె.ఎస్ దుల్షాదున్నిసా,వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ ఆచారి పేర్కొన్నారు. గురువారం పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పన శుభ్రత ఆరోగ్య భద్రతాపరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా రూ. 29.73 లక్షలతో 2నూతన ట్రాక్టర్లు,50 పుస్కాట్ బండ్లను శానిటేషన్ అధికారులకు అందజేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న వాహనాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రత్యేక చొరవ చూపి తక్షణ పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి కౌన్సిలర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్ కుమార్,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర, భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, విశ్వహిందూ పరిషత్ పులిచర్ల వేణుగోపాల్, నరసింహారెడ్డి, శరత్ బాబు, అన్నం అరవింద్, జింక చంద్రశేఖర్, మురళీమోహన్ రెడ్డి లతోపాటు విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో పాటు ప్రత్యేకమైన వాహనంలో హనుమాన్ శోభాయాత్రను కూడా నిర్వహించారు. వందలాదిమంది ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవత హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-రామగిరి: శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానం నందు 70 రోజులకు గాను హుండీ లెక్కింపు చేయగా రూ.7.59,214 వచ్చింది అని దేవాలయ అధికారులు గురువారం తెలిపారు. సదరు హుండీ లెక్కింపు సందర్భంగా రామగిరి బ్యాంకు మేనేజర్ స్టాఫ్, ముత్యాలపల్లి గ్రామస్తులు నసనకోట గ్రామస్తులు దేవాదాయ శాఖ జిల్లా అధికారి బి.నరసింహ రాజు, ఇ.ఓ.బి ఆర్. వెంకటేశులు పాల్గొన్నారు.

ధర్మవరంలో హాకీ టర్ఫ్ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక సహకారంతో ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ , ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ - ఇది కేవలం ఒక క్రీడా మైదానం మాత్రమే కాదు. ఇది ధర్మవరం యువతకు అవకాశాల తలుపులు త్రాసే అరుదైన అవకాశంగా నిలవనుంది అని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టితో , క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన ,ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఖరారు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ధర్మవరం యువతకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునే సదవకాశం లభించడం అదృష్టం అన్నారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈ ప్రక్రియ దానికి మరో సాక్ష్యంగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, సర్వేయర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, బి. గౌరీ ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులకు సమయపాలన పట్టదా

విశాలాంధ్ర-సంబులపూలకుంట: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో సమస్యలు విన్నవించుకోవడానికి కార్యాలయాలకు వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎంపిడివో,తహసీల్దార్ కార్యాలయాలు, మండల కేంద్రంలో ఉన్న రెండు సచివాలయాలలో ప్రజల సమస్యలు అధికారులతో చర్చించాలని వెళ్లగా అక్కడ ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. మండల ఉన్నతాధికారులు సిబ్బంది తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించక పోవడంతోనే సిబ్బంది కార్యాలయాలకు చుట్టపుచూపుగా వచ్చి వెళుతున్నారే తప్ప ప్రజలకు సేవ చేయాలని ఏ అధికారికి ఆలోచన లేదన్నారు. గ్రామ సచివాలయాలలో సమయానికి సిబ్బంది లేక పోవడంతో కూలి పనులు మాని మండల అధికారుల వద్దకు వస్తే అక్కడ కూడా అధికారులు లేక,ఎప్పుడు వస్తారో తెలియక ఊసురు మంటూ అధికారులు వచ్చే వరకు వేచి ఉండాల్సిన గతి పట్టిందని పల్లెవాసులు అంటున్నారని తెలిపారు. మండల కార్యాలయాలలో పని చేస్తున్న అధికారుల తీరును సిపిఐ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించే విధంగా చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈఎస్ఐ, పీఎఫ్ సొంత ఖాతాలోకి మళ్లించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకొవాలి

విశాలాంధ్ర - హిందూపురం : ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ సొంత ఖాతాలోకి మళ్లించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గురువారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ, ఈఎస్ఐ, పిఎఫ్ 250 మంది పీహెచ్ వర్కర్ల ఈఎస్ఐ, పిఎఫ్ విత్ డ్రా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గారిని కోరారు. కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్ధగిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో మినీ మహానాడు

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 24 వ తేదీన శనివారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జరిగే మినీ మహానాడు కార్యక్రమంను మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని గురువారం టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద నుండి ఉదయం 10.00 గంటలకు వాహనాల్లో ర్యాలీగా వెళ్ళడం జరిగింద న్నారు,ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపు ఇచ్చారు.

యోగాతో సంపూర్ణరోగ్యం

విశాలాంధ్ర - అగళి : యోగాతో సంపూర్ణరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీఓ యాదవేంద్ర పేర్కొన్నారు. అగళి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు వివిధ యోగాసనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నెలరోజులపాటు జరుగుతుందని తాసిల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం వలన ఆరోగ్య సమస్యలు ఉండవని మనస్సుకు ప్రశాంతత తదితర ఉపయోగాలు ఉన్నట్లు దీంతో ప్రతిరోజు యోగాసనాలు చేయాలని సూచించారు. ఈ యోగ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బారావు, ఆర్ ఐ చంద్రశేఖర రావు, సీనియర్ అసిస్టెంట్ గురన్న, వీఆర్వోలు, ఎంపీడీవో యాదవేంద్ర, ఏవో రాజేంద్రప్రసాద్, ఏపీవో మంజునాథ్ ఉపాధి హామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ అభివృద్ధికి నిధుల మంజూరు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ,ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి అని ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం మార్గంలో రూ.4.30 కోట్ల నిధులు కేటాయించబడ్డాయి అని, ఈ నిధుల రూ.1.29 కోట్లు ఘన వ్యర్థాల నిర్వహణకు, రూ.1.29 కోట్లు - తాగునీటి సరఫరా మెరుగుదలకు,రూ.1.72 కోట్లు - మునిసిపాలిటీ సాధారణ అభివృద్ధి పనులకు కేటాయించబడ్డాయి అని తెలిపారు.ప్రజలకు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, ఆరోగ్య భద్రత పరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మంత్రివర్యులు శ్రద్ధ వహిస్తున్న విషయం ప్రత్యేకంగా పేర్కొనదగ్గది అని తెలిపారు. ఈ నిధుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంలో ధర్మవరం ప్రజలు రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపారు.

కోరుకొండ సైనిక పాఠశాలకు ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికారిక సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ మహేంద్ర కుమారుడు యోక్షిత సాయి గురువారం వెల వడిన సైనిక పాఠశాల ఫలితాలలో విద్యార్థి ఎంపికైనట్లు తండ్రి మహేంద్ర తెలిపారు, విద్యార్థి యోక్షిత సాయి, ఎంపిక పట్ల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు, అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కూడా చరవాణి ద్వారా ఆశీర్వదించినట్లు తెలిపారు.

ఇద్దరూ ఉపాధ్యాయులు సస్పెండ్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దేమకైతే పల్లి పంచాయితీ గాద్రాజుపల్లి పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు జగన్మోహన్, టేకులోడు పంచాయతీలోని ఆరుమాకులపల్లి ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప తెలిపారు వీరు ఇరువురు కర్ణాటక రాష్ట్రమైన బాగేపల్లిలో జూదం ఆడుతుండగా పోలీసులకు పట్టబడడంతో వీరిపై కేసు నమోదు కావడంతో సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవినహళ్ళి, కేబి హళ్లి, చౌళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఫైరోజ్ బేగం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్న వారికి తగు సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పద్మజ, మంజునాథ్, ఎం పి హెచ్ ఓ. మల్లప్ప, సూపర్వైజర్. రమణ, ఫార్మసిస్ట్ విశ్వనాథ్, ల్యాబ్ టెక్నీషియన్. ఆదిల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానంద డిగ్రీ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-ధర్మవరం: డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలనందు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రభంజనం సృష్టించిందని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇన్చార్జి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు కళాశాలలో విద్యార్థులతో కలిసి కేకును కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీకాం నందు కళాశాల విద్యార్థిని జీ. పావని 97.5 శాతము, బీఎస్సీ నందు జయచంద్రిక 90 శాతంతో టౌన్ ఫస్ట్ ర్యాంకులను సాధించారని వారు తెలిపారు. అలాగే జ్యోతిక 96 శాతంతో టౌన్ సెకండ్ ర్యాంకు, తనూజ మరియు షాఫియా 93 శాతంతో టౌన్ థర్డ్ ర్యాంకును సాధించారని తెలిపారు. అదేవిధంగా బీకాం నందు భావన 92 శాతం, లోకనాథ్ 92 శాతం, ప్రీతి 90 శాతం, బుషారా 90 శాతం, సాదియా భాను 90 శాతం, తదుపరి బీఎస్సీ గ్రూపు నందు మధుశాలిని 88 శాతం, అమృత సాయి 87 శాతం, లావణ్య 85 శాతం, రవితేజ 85 శాతం, మణికంఠ 84 శాతం, ప్రత్యూష 81 శాతం, బీబీఏ నందు రాజేష్ 80 శాతంతో పట్టణంలోనే అగ్రగామి సంస్థగా మరొక్కమారు నిరూపించుకున్నదని, ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీనివాసులు,జయకృష్ణ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలి

విశాలాంధ్ర - అగళి : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే రేషన్ బియ్యం అందించాలని గత ప్రభుత్వం నియమించిన ఎండియు ఆపరేటర్లను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ గురువారం రెవిన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండియు ఆపరేటర్లు మాట్లాడుతూ జూన్ ఒకటి నుండి తమను తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని తాము విధుల్లో చేరిన సమయంలో 72 నెలలు అగ్రిమెంట్ ఉందని మేము మరో రెండేళ్ల విధుల్లో కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం రాత్రికి రాత్రే ఈ అనాలోచిత నిర్ణయం తీసుకోవడంతో వేలాదిమంది ఎండియు ఆపరేటర్లు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాఆలోచించి తన నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలని వారు కోరారు.

భాషాపై పట్టుండాలి : అంజలి సౌభాగ్యవతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా తెలుగు ఆంగ్లంపై తప్పనిసరిగా పట్టు ఉండాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతోపాటు తెలుగు, ఆంగ్లం విషయంలో మంచి మెలకువలను తెలుసుకోవాలని టీచర్ వెన్నెల ద్వారా తెలియజేశారు. అదేవిధంగా నీతి కథలతో పాటు చక్కగా రాయిట, చదువుట కూడా ఉండాలని తెలిపారు.ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

మండల వైసీపీ కన్వీనర్‌గా పగడాల వెంకటేష్

విశాలాంధ్ర-గోరంట్ల: వైసీపీ మండల కన్వీనర్‌గా పగడాల వెంకటేష్‌ను ఏకగ్రీవంగా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. తన ఎంపికకు రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ కృషితోనే తనకు అవకాశం వచ్చిందని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా పగడాల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన నూతన మండల కన్వీనర్ పగడాల వెంకటేష్‌కి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, మే 2025

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ అధిష్టానంతో పాటు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు తనను పెనుకొండలో బుధవారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమం అనంతరం తనను ఏకగ్రీవంగా గోరంట్ల మండల నూతన కన్వీనర్‌గా ఎన్నుకోవడం పట్ల తనకు ఆనందంగా ఉందని గత 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలో అందించానని, కృషికి తగ్గ ఫలితమే నేడు మండల కన్వీనర్‌గా తనకు అవకాశం వచ్చిందని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాని వమ్ము చేయకుండా ప్రతి నాయకుడికి, కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పాత మండల కన్వీనర్ సోమశేఖర్‌కు వీడ్కోలుతో పాటు నూతన మండల కన్వీనర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సమావేశం నిర్వహించారు. అలాగే సోమశేఖర్ మాట్లాడుతూ నాకు రాజకీయ గురువు మాజీ మంత్రి మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప అని ఆశీర్వాదం వల్లే నేను రాజకీయాల్లోకి వచ్చి ఏకధాటిగా దాదాపు 11సంవత్సరాలు మండల కన్వీనర్ గా కొనసాగానని మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. ప్రతిపక్షంలో కూడా తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని ధర్నాలు రాస్తారోకోలు తెలుగుదేశం పార్టీ నాయకులకు అండగా నిలిచానన్నారు,అలాగే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ క్రమశిక్షణతో కూడిన నాయకుడిగా పార్టీకి సేవలు అందించడం జరిగిందని తెలిపారు,ఎంపీ బీకే యు పార్థసారథి మరియు మంత్రి ఎస్ సవిత లను చూసి,వారి సహాయ సహకారాలతో తాను మంచి నాయకుడిగా ఎదగడంతోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించి,పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు, అలాగే నూతన మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి నీస్వాగతిస్తూ ఘనంగా సత్కరించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం లోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, మాజీ సర్పంచ్ సరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్,ఉత్తమ రెడ్డి,నిడిమామిడి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, నాగరాజు,జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్,పచ్చ అశోక్ కుమార్, వృషభ దేవుడు,ప్రకాష్, జయరామ్, మహేంద్ర, మల్లా పల్లి మొహమ్మద్, శ్రీనివాసులు, నరసింహులు,బెల్లాల చెరువు చంద్ర,మాజీ సర్పంచ్ తిరుపాల్, సుబ్బరాయుడు,అచ్యుత్ చౌదరి, శ్రీనివాస నాయక్,రవి నాయక్, రామచంద్ర రెడ్డి,సోమశేఖర్ తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమడగూడురులో.. తిరంగా యాత్ర

విశాలాంధ్ర-అమడుగూరు: ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన నేపథ్యంలో బిజెపి నాయకులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, మండల ప్రజలు భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ ఆవరణం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు వేమనారాయణ మాట్లాడుతూ మన దేశ సైన్యం సౌర్య పరాక్రమాం తెగువ, వీరోచిత పోరాటం ముందు పాకిస్తాన్ ఆర్మీని,ఉగ్రవాదులను మట్టిలో కరిపించిన అగ్నివీర్ ఆర్మీ జవాన్ మురళి నాయక్ యుద్ధభూమిలో వీరమరణం పొందారని, పాకిస్తాన్లోని ఉగ్రవాదులను మట్టుపెట్టిన భారత సైన్యానికి మద్దతుగా నిలవడం ప్రతి భారతీయుని ప్రథమ విధి అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామనాథరెడ్డి, మేకల శ్రీనివాసులు, ఐ రాము, సురేంద్ర, హరి నాయక్, పోలీసులు గంగాధర్, భాస్కర్, రఘువీరారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమజయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. హంపాపురం సమీపంలోని 39అడుగుల అభయాంజనేయ స్వామి పుణ్యక్షేత్రంలో భక్తులు ఈశ్వరయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు చేశారు. గోపూజ, మహాగణపతి పూజ, రామ తారక పవమానసుత హెూమం, 39 అడుగుల అభయాంజనేయ స్వామికి మహాభిషేకం, సీతారామ కళ్యాణం, మహా పుష్పాభిషేకం, పూర్ణాహుతి, స్వామి వారికి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలంలో హనుమాన్ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామాలయం ఆంజనేయ స్వామి దేవాలయాలు ఉన్న గ్రామాలలో స్వామిని వారి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆత్మకూరులో హనుమాన్ జయంత్యోత్సవం సందర్భంగా రాతిదూలం పోటీలు నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆత్మకూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రివేళ రామనామ సంకీర్తనలతో గ్రామాలు మారుమ్రోగాయి.

వైభవంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-బొమ్మనహల్: బొమ్మనహల్ మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి శనివారం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు, పూజలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణ చేసి హనుమద్ వ్రతం నిర్వహించారు. క్షణక్షరి హెూమము, మహాపూర్ణావతి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. స్వామి సన్నిధిలో మడుగు తేరు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త కాశీనాథ్ శెట్టి, శాంతయ్య, గాలి బసప్ప, దేవాదాయ శాఖ సిబ్బంది ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి : మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారి ఆలయాలలో ఆలయ అర్చకులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు వెంగమ నాయుడు కాలనీలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా చేశారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం చేసి వివిధ పూలమాలతో అలంకరించారు అర్చనలు చేసి హారతులు సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని టెంకాయలు సమర్పించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు అర్చకులు, ఆలయ కమిటీ , భక్తుల అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని చెరువు కట్ట వీధిలో గల శ్రీ జీవి ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు అర్చకులు చంద్రకాంతచార్యులు శ్రీనివాసచార్యులు, కమిటీ, భక్తతుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అర్చనలు, పూజలు, వివిధ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విగ్రహానికి వివిధ పూలమాలతో పాటు వడమాల కార్యక్రమాన్ని కూడా నిర్వహించిన వైనం భక్తాజులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం తీర్థప్రసాదాల కార్యక్రమంతో ముగిసింది. తదుపరి శ్రీనివాస నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో అర్చకులు రాజేష్ ఆచార్యులు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం స్వామివారిని వివిధ పూలమాలలతోనూ, తులసి మాలలతోనూ, వడమాలతో అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. తొలుత అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంతో ముగిసింది.

అన్ని శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గం అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మారుమూల ప్రాంతాలలో సైతం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఆరు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎల్లిపోగుల ఆనంద్



విశాలాంధ్ర-గుంతకల్లు: ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్పీఎస్ ఆఫీసులో సీనియర్ నాయకులు నర్సింహులు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నూతన అధ్యక్షులను అలాగే పట్టణ మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులను పట్టణ మండల అధ్యక్షులను జరుగుతుందని మరి రాబోయే కాలంలో ఎమ్మార్పీఎస్‌ని బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలు ఉత్సాహంగా పనిచేయాలని ఆయన సూచించారు. గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఎల్లిపాయల ఆనంద్.. నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు అందజేశారు. అనంతరం ఎల్లిపోగుల ఆనంద మాట్లాడుతూ నాకిచ్చిన నియోజకవర్గ పదవిని దుర్వినియోగం చేయకుండా మాదిగల కోసం మాదిగ హక్కుల కోసం పోరాడుతానని ఈ సందర్భంగా అలాగేమందకృష్ణ మాదిగకు, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, సీనియర్ నాయకులు నరసింహులుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పట్టణ అధ్యక్షుడిగా బబ్లు, మండల అధ్యక్షుడు రాజులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు లాలప్ప, కుమారు, హరిచంద్ర, బాలాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు గుత్తి సునీత ,పకీరప్ప, హెూన్నూరు, ఓబులేసు,ఇషాక్ ,ఆనంద్, నవీన్ ,పెద్దిరాజులు, శశి పాల్గొన్నారు.

ఘనంగా హనుమన్ జయంతి వేడుకలు



ధర్మకర్త తలారి పరుశురాముడు మాట్లాడుతూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ హనుమంతుని జన్మదినోత్సవం వైశాఖ శుద్ధ దశమి నాడు జరుపు కుంటూ ఈ రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసా

విశాలాంధ్ర-గుంతకల్లు: శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచాఅమృతముతో అభిషేకం నాగవల్లి దళార్చన, సింధూరార్చన పుష్పాలంకరణతో జరిగినది. అలాగే ప్రభుత్వ అధికారులు గుంటకల్ ఎమ్మార్వోరమాదేవి, వన్ టౌన్ సిఐ మనోహర్, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, కసాపురం ఎస్సైవెంకటస్వామి, గుత్తి ఎస్సై సురేష్, కానిస్టేబుల్స్, ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ స్వామివారి దర్శించుకోవడం జరిగింది. వారికి శాలువాలతో తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. అనంతరం ఆలయ పారాయణం ,రామనామ జపం చేస్తారు హనుమంతుని జన్మవృత్తాంతం శివమహాపురాణం రామాయణం మొదలైన గ్రంథాలలో అనేక గాధలతో వివరించబడి ఉంది. మీరు కోరిన కోరికలు తీర్చే స్వామి అమ్మవారిని దర్శించి మీకు అనేక రకాలైన సమస్యలు బాధలను తొలగించుకోవాలని అష్ట ఆయురారోగ్యాలు పొందాలని సుఖ సంతోషాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పల్లెల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు శంకర్, విఆర్ఓ కృష్ణ, వెంకటేష్ ,తలారి రామ్ చరణ్ తేజ, సంజీవ రాయుడు, మురళి, శ్రావణి పాల్గొన్నారు.

మొదటి సెమిస్టర్ ఫలితాలలో
శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల విజయ పరంపర

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాలలో స్థానిక ఎల్. పి. సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి బి ఏ గ్రూపు నందు బి.అపర్ణ: 90 శాతము, కె.షబానా : 88.5 శాతము, జె.అమృత వర్షిణి :87.5 శాతము, అదేవిధంగా బీకాం గ్రూపు నందు ఎస్. సహనార : 88 శాతము, పి. జ్యోతి :86 శాతము, డి.కుసుమ :86 శాతము, అమ్రిన్ : 85 శాతము, ఎస్. హజీరా బాను : 83 శాతము, తదుపరి బీఎస్సీ గ్రూపు నందు టీ.లక్ష్మీ ప్రసన్న: 83 శాతము, టీ. జీవిత : 82 శాతము, జి. మేఘన సాయి ప్రణతి: 81 శాతము తో యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కరెస్పాండెంట్ సాయి, డైరెక్టర్ జగదీశ్ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. కేవలం అత్యధిక మార్కులనే గాక ఓవరాల్ 100 శాతము ఫలితాలతో ఏ కోణంలో విశ్లేషించిన" శ్రీ పద్మావతి"విద్యా వైభవం ప్రస్ఫుటంగా సాక్షాత్కరించింది అని తెలిపారు.ఇంతటి ఘన విజయానికి కారణమైన తల్లి తండ్రులకు, అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలియ చేశారు.

శ్రీరాముని భక్తుడు హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-పామిడి : తెలుగు పంచాంగం ప్రకారం మన దేశంలో హనుమాన్ జయంతిని రెండుసార్లు జరుపుకుంటారు. చైత్ర మాసంలో పౌర్ణమి తిథి రోజున ఒకసారి, వైశాఖ మాసంలో క్రిష్ణ పక్షంలో దశమి తిథి నాడు హనుమాన్ జయంతి సందర్భంగా పామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పి.కొండాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులతో ఆలయం కీటకిటలాడింది. జయంతి పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి చందనం వేసి తమలపాలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం, శ్రీరాముని భక్తుడు హనుమంతుడు. ఆంజనేయుడిని ఆరాధించిన వారికి సకల పాపాలు తొలగిపోయి విముక్తి లభిస్తుందని పూజారులు తెలిపారు.

ప్రాచీన గుత్తి కోటలో హనుమంతునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుత్తి: ప్రాచీన గుత్తి దుర్గంలో మారు గుత్తి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సంభారపు ధర్మకర్త నాగరాజు ఆధ్వర్యంలో హనుమ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజుల కాలం నుండి అనుబంధం ఉన్న ధర్మ కర్త నాగరాజు వంశీకులు, సైనికులుగా కూడా పనిచేసారు.ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసారు.గుత్తి కోట రక్షకుడుగా హనుమాన్ విగ్రహం అప్పటి విజయనగర రాజులు ప్రతిష్ట చేసారని ధర్మ కర్త తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి,ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు,గుత్తి కోట వాస్తవ్యులు,గుత్తి మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్,గుత్తి కోట గైడ్ రమేష్,సంరక్షణ సమితి సోషల్ మీడియా కన్వీనర్ శివ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. కొత్త చెరువులోనే మరువ ఆంజనేయస్వామి, కాలవ గడ్డ ఆంజనేయస్వామి, మైలేపల్లి ఆంజనేయ స్వామి, ఆలయాలలో ఈ జయంతి వేడుకలను ప్రజలు భక్తులు స్వామి వారి చిత్రపటాన్ని భజనలు చేసుకుంటూ ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు విజ్జి స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ పంచామృతాభిషేకాలు ఆకు పూజ మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించి ప్రసాదం వినియోగించారు. ఈ హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ మాల ధారణ ఇరుముడి కార్యక్రమం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక రొద్దం పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయంలో దాదాపు 100 మంది హనుమాన్ మాలను ధరించి 48రోజులుగా భక్తి నిష్ట శ్రద్ధలతో మాలను హనుమాన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం అర్చకులు గిరి స్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తు న అన్నదాన కార్యక్రమం చేపట్టారు తదుపరి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణతో గ్రామ పురవీధుల గుండా భక్తి పాటలు నృత్యాలు డప్పుల మోత బాణాసంచా చేయించుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు ఇరుముడి స్వాముల బంధువులు స్నేహితులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇస్లాపురం గ్రామంలో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుగొండ నగర పంచాయతీ ఇస్లాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి మరియు ఆలయ నిర్మాణ 6వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మరియు జ్యోతుల మహెూత్సవము ఆంజనేయస్వామి చిత్రపటం ఊరేగింపు కార్యక్రమంలలో పాల్గొని , అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కౌన్సిలర్ హనుమంతు, వడ్డి శ్రీహరి,ప్రతాప్, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, రామాంజనేయులు, నారాయణ నాయక్,దుద్దేబండ శ్రీరాములు,హనుమన్న,సత్యం, సురేష్, పోతన్న, ముత్యాలమ్మ ,ఇస్లాపురం గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు పాండురంగ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో నేడు శుక్రవారం సాయంత్రం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు గురువారం ఆలయ నిర్వహణ తెలిపారు. శుక్రవారం ఉదయం ముందుగా స్వామివారి స్వామివారికి విశేష పూజలు జరిపించి ప్రారంభిస్తున్నట్లు తిరిగి సాయంత్రం స్వామివారి రథోత్సవం జరుగుతుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు కావాలన్నారు.

వైసీపీ ఎంపీ మిథున రెడ్డినీ కలిసిన ఉషారాణి

విశాలాంధ్ర-కణేకల్లు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డిని రాయ దుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కె.ఉషా రాణి మర్యాదపూ ర్వకంగా కలిశారు. జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున రెడ్డి విచ్చేశారు. ఎంపీ మిథున రెడ్డిని రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉషారాణి మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే ఇచ్చి సన్మానించారు. అనంతరం సమావేశంలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా కలిసి వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేయాలని అలాగే అందరూ కలిసి వచ్చే 2029ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని మన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం



విశాలాంధ్ర - శింగనమల : మండలపరిధిలోనిమరవకొమ్మ క్రాసులో వెలసిన అతి పురాతన మైన మరవ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయ ంతి మహెూత్సవంను భక్తబృ ందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ఆంజనేయ స్వామికీ ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించి డంతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ స్వామి ప్రత్యేకపూజలో ఎంపీడీవో భాస్కర్ ,సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, డాక్టర్ ఆంజనేయులు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రాసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సోమందేపల్లి: హనుమాన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అర్చకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు తదుపరి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణతో గ్రామ పురవీధుల. డీజే గుండా భక్తి పాటలు వినిపిస్తూ నృత్యాలు చేస్తూడప్పుల మోతా బానసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు భక్తాదులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఎటువంటి సంఘటన జరగకుండా ఎస్సై పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చూడటానికి. వేలాది మంది భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని కొంకల్లు గ్రామం పలమేరలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామస్తులు హనుమాన్ జయంతి వేడుకలను అర్చకులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేక, నెయ్యి అభిషేకం, ఆకు పూజ తదితర పూలతో అలంకరణ చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు చిత్రప్రసాదం వినియోగించి అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మందలపల్లి ఎస్ రాయవరం పూజారిపల్లి మేకల గట్ట ఎస్ఎస్ గుండ్ల గ్రామాల భక్తులతో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన ఆంజనేయ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులకు వివిధ రకాల అన్న సంతర్పణ నిర్వహించారు.